# మనం వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం

బుధవారం | 29 | అక్టోబర్ | 2025 | పేజీలు - 3




## సమ్మక్క సారలమ్మ జాతర పై ఎమ్మెల్యే సమీక్ష



3 లో



నియోజకవర్గంలోని 40 వ డివిజన్ ఉప్పారోని కుంట ప్రాంతములో పెద్ద మోరి డ్రైనేజి లో పేరుకుపోయిన చేత్త వాటర్ బాటిల్స్ పిచ్చి మొక్కలతో పేరుకుపోయి నిండి పోయి దుర్వాసన విపరీతంగా దోమలు చెత్త పేరుకుపోయి డ్రైనేజి పైకి వస్తోంది కానీ పట్టింపు లేదు కార్పొరేషన్ సిబ్బందికి నెలకు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడని వైనం.

# పారిశుద్ధ్యంపై పట్టింపేదీ?

3 లో

- హనుమకొండ, మనంప్రతినిధి


## WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

వరంగల్, జనగామ, ములుగు,
మహబూబాబాద్, భూపాలపల్లి, సిరిసిల్ల

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతోంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

సంప్రదించాల్సిన నెంబర్
93912 85007


ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

3 లో



# మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పితృవియోగం

## పార్థివ దేహాన్ని సందర్శించినివాళులు అర్పించి,ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన మాజీ మంత్రి

**పర్వతగిరి , అక్టోబర్ 28 ( మనం న్యూస్ ):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీష్ రావు తండ్రి కీ. శే. తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయాన్నే స్వర్గస్తులైనారు.. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి కీ. శే.సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**వర్ధన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సందర్భంగా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణంలోని పుస్కోస్ స్కూల్ నుండి 8వ తరగతి విద్యార్థులకు వర్ధన్నపేట ఎస్సై ఎన్ సాయిబాబు, మేరుగు రాజు అలాగే పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీసు కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్లో వాడే సాంకేతికత గురించి,రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు వంటి వాటిని చూపించడం పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, పరికరాలను ప్రదర్శించారు. పిఎస్ లో ఉండే అన్ని వర్టికల్స్ గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు మొదటి దశ నుండి కోర్టుకు వెళ్లే చివరి దశ వరకు ఎవరు ఏం పని చేస్తారు ఎలా చేస్తారు ఎలా రెస్పాండ్ అవుతారని విద్యార్థులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, సన్నిహిత, ఇన్చార్జ్, రైటర్స్,లాకప్స్ ప్రాపర్టీ గదులను పోలీస్ సిబ్బంది చూపించారు.



# సకాలంలో రుణాలు చెల్లించాలి

**దుగ్గొండి, అక్టోబర్ 28 (మనం న్యూస్):** మార్చి నాటికి మందపల్లి బ్యాంక్ ఎన్పీఏ నుంచి బయట పడేలా సహకారం అందిస్తామని డీపీఎం శంకర్ అన్నారు. ఈ మేరకు వీఓలు, సీసీల నుంచి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. స్వయం సహాయక బృందాల ద్వారా చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు పొందేందుకూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని డీపీఎం శంకర్ అన్నారు. మండలంలో గత కొంత కాలంగా రుణాల చెల్లింపులో వెనుకబడి ఉందని తెలిపారు. అందుకోసం ఆయా గ్రామాలకు చెందిన వీఓలు సీసీలకు సహకరించాలని పెర్కొన్నారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాయితీ పై యాంత్రికరణ పథకాలు





**దుగ్గొండి, అక్టోబర్ 28 (మనం న్యూస్):** డివిజన్ పరిధిలో గల దుగ్గొండి మండలం గల ఉద్యాన రైతులకు ఉద్యాన శాఖ నుండి రాయితీ ద్వారా ఈ క్రింది పథకాలు అందజేయడం జరుగుతుంది ఉద్యాన శాఖ అధికారని జ్యోతి తెలిపిన వివరాలు 1. కూరగాయల సాగు చేసే రైతులకు ఎకరానికి కూరగాయల నారు లేదా విత్తనాలకు 9600 రాయితీ ఇవ్వడం జరుగుతుంది 2. మామిడి మరియు అరటి తోటలలో పంట నాణ్యత పెంచడానికి ఫ్రూట్ కవర్స్ లేదా బంచ్ కవర్స్ ఒక్కొక్క రైతుకు ఎకరానికి రాయితీ పదివేల రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతా ఉంది. 3. సేంద్రియ వ్యవసాయం కోసం వర్మీ కంపోస్ట్ తయారీకి ఆయిల్ ఫామ్ ఇతర ఉద్యాన పంటలు వేసిన రైతులకు వర్మి బెడ్స్ ,ఒక్కొక్క రైతుకు రెండు చొప్పున అనగా 16 వేల రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతా ఉంది. 4. ₹ఉద్యాన యంత్రీకరణ₹ వార్షిక సంవత్సరం ఉద్యాన పంటలలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా బ్రేస్ కట్టర్స్-6 పవర్ విడర్ -3 తైవాన్ పంపులు -30మన డివిజన్ కు కేటాయించడం జరిగింది. దీనికి 50 శాతం రాయితీ ద్వారా ప్రభుత్వం నుండి ఎం ప్యానెల్మెంట్ చేసుకున్న అధికృత డీలర్ నుండి రైతులు కొనుగోలు చేసి సంబంధిత ఉద్యాన అధికారికి బిల్లు ఇతర ధృవపత్రాలు అందజేయాలి. రాయితీలు పొందుటకు కావలసిన ధ్రువపత్రాలు 1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ 2. ఆధార్ కార్డ్ 3. బ్యాంక్ అకౌంట్ 4. పాస్పోర్ట్ సైజ్ ఫోటో పాటు అప్లికేషన్ ఫామ్ ను సంబంధిత ఉద్యాన విస్తరణ అధికారి లేదా ఉద్యాన అధికారికి అందజేయాలి. జి త్రివేణి, ఉద్యాన విస్తరణ అధికారి.- 8374991728 ఉద్యాన అధికారి- -8977714061.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

**పర్వతగిరి , అక్టోబర్ 28 ( మనం న్యూస్ ):** పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సూర అశోక్ మాజీ ఎంపీటీసీ రమేష్ తండ్రి కీ. శే.సూర మల్లయ్య ఇటీవల మరణించగా మంగళవారం పర్వతగిరి మండల బిఆర్ఎస్ నాయకులు వారి నివాసానికి చేరుకొని మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి. ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ బోయిన్ పేల్లి యుగంధర్ రావు. ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్. మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్. మండల అధ్యక్షులు చీమల బిక్షపతి. మాజీ సర్పంచ్ పంజా మహేష్. ఉద్యమకారుడు మేకిరి మల్లికార్జున్. ఉప సర్పంచ్ సతీష్. కుమారస్వామి. బొట్ల మధు. బొట్ల భాస్కర్. పిట్టల రాజు. అల్లాడి నరసయ్య. రాపాక రాజశేఖర్. గ్రామ పార్టీ అధ్యక్షులు నాంపల్లి సంపత్. పవన్. నాయకులు మండల ముఖ్య నాయకులు. కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**నడికూడ అక్టోబర్ 28 (మనం న్యూస్):** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానోపాధ్యాయుడు నూతి వేణుగోపాలస్వామి స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.అంతే కాకుండా ఇదే పాఠశాలలో పనిచేస్తున్న దేవా ఉపాధ్యాయులు విద్యార్థులకు 3000 రూపాయల విలువ గల స్టడీమెటీరియల్ ఇవ్వడం చాలా అభినందనీయమని అంటూ ఉపాధ్యాయున్నీ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల 2026 ఎంపిక కొరకు చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలిక శిక్షణ ఇస్తున్న తరుణంలో విద్యార్థులకు సౌలభ్యం కోసం స్టడీ మెటీరియల్ ను అందజేసిన సహచర ఉపాధ్యాయులు దేవా గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, శరత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**పరకాల, అక్టోబరు 28 (మనం న్యూస్):** స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న సాఫ్ట్స్కిల్స్ కోర్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అన్నారు. నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో యూత్ ఎంప్లారు మెంట్ ప్రోగ్రాం కింద విద్యార్థులకు ఉచిత శిక్షణ, ప్లేస్మెంట్ ఇస్తున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి.సర్దార్, అధ్యాపకులు వెంకటరెడ్డి, రవీందర్రెడ్డి, రవీందర్, చేరాలు, రాజు, తిరుమల, జ్యోతి, వీర జగన్నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# కుడా భూముల అమ్మకాలను విరమించుకోవాలి

**హనుమకొండ, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి):** కుడా భూముల అమ్మకాలను విరమించుకోవాలని, ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ కాంప్లెక్సు నిర్మించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వామపక్ష పార్టీ ల హనుమకొండ జిల్లా కార్యదర్శిలు జి. ప్రభాకర్ రెడ్డి ఇక్క కర్రె బిక్షపతి ఇఖ , ఎనరెడ్డి హంసరెడ్డి ఇఖ్ఖ(), కొడగాని శివాజీ ఖ్ఖిలు మాట్లాడుతూ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కు డా), నగర అభివృద్ధికి నిధులు లేవని హనుమకొండ పట్టణం బాలసముద్రం లోని ప్రెస్ క్లబ్ వెనక వైపు గల 2 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని నవంబర్ 03వ తేదీన బహిరంగ వేలం వేసి దాని ద్వారా వచ్చే ఆదాయంతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించడాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన ప్రభుత్వమే ఇలాంటి వైఖరి తీసుకోవడం సరైంది కాదన్నారు. ఈ ప్రభుత్వ భూమిని అమ్మి వచ్చిన ఆదాయంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అందంగా ముస్తాబు చేసి నగర సుందరీకరణ చేస్తామని, బహుళ జాతి కంపెనీలు ఈ భూమిని కొనుగోలు చేసి ఇక్కడ తమ వ్యాపార లావాదేవీలు ప్రారంభిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం వాదించడం సరైంది కాదన్నారు. కుడా కు ఆదాయం కావాలనుకుంటే ప్రభుత్వ భూములను అభివృద్ధి చేసి లీజుకు ఇవ్వడం ద్వారా, వ్యాపార సముదాయాలు, మల్టిప్లెక్స్ లను కట్టించి అద్దెకు ఇవ్వడం ద్వారా కుడా సంస్థ తన ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చున్నారు. తెలంగాణ రాష్ట్రానికి రెండవ రాజధానిగా ఉన్న గ్రేటర్ వరంగల్ మహానగరం అభివృద్ధి చేయాలంటే అనేక మార్గాలు ఉన్నాయి. కానీ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నగర నడిబొడ్డున ఉన్నటువంటి విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా నగరాన్ని అభివృద్ధి చేస్తామనడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. భద్రకాళి గుడిని అభివృద్ధి చేయాలంటే దేవాదాయశాఖ దాని అభివృద్ధి చేస్తుంది, కానీ ప్రభుత్వానికి ఆదాయం కోసం, వందల కోట్ల విలువైన భూమిని కేవలం 85కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో అమ్మ కానికి పెట్టడం పలు అనుమానాలను కలిగిస్తుందని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలనివారు డిమాండ్ చేసారు. ఈ ప్రతినిధి బృందంలో వామపక్ష పార్టీల నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, మంద సంపత్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడారి శ్రీనివాస్, ఆరెస్పీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామల మోహనరావు, యంసీపీఐ(యు ) రాష్ట్ర నాయకులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**-- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి):**వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై పట్టింపేది

**హనుమకొండ, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి):** నియోజకవర్గంలోని 40 వ డివిజన్ ఉప్పారోని కుంట ప్రాంతములో పెద్ద మోరి డ్రైనేజి లో పేరుకుపోయిన చేత్త వాటర్ బాటిల్స్ పిచ్చి మొక్కలతో పేరుకుపోయి నిండి పోయి దుర్వాసన విపరీతంగా దోమలు చెత్త పేరుకుపోయి డ్రైనేజి పైకి వస్తోంది కానీ పట్టింపు లేదు కార్పొరేషన్ సిబ్బంది కి నెలకు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడని వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ సానిటరి ఇన్స్పెక్టర్ ఇక జవాన్ అతనే కార్పొరేషన్ ఎమ్ హెచ్ ఓ అనుకుంటాడు అంత పెద్ద స్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు చెబితేనే పనులు చేస్తాడు మామూలు వ్యక్తులు చెబితే పనులు చెయ్యడు స్థానిక ప్రజలు డ్రైనేజి పనులు చేస్తూఉంటే వారి బాధలు చూడలేక అధికార పార్టీ నేత అవునూరి కుమార్ ( బాయి కాడి )కుమార్ అతను స్థానికుల సహాయం తో ఒక్క కట్టెకు పార కట్టి వాటర్ బెటిల్స్ ప్లాస్టిక్ కాగితాలు తొలిగించారు ఉప్పారోని కుంట అంటే పట్టింపులేదు కార్పొరేషన్ వారికి పన్నులు కట్టకపోతే ఇంటిపై వచ్చి నానా ఇబ్బందులు పెడతారు కనీసం మోరీలు సిసి రోడ్లు కూడా వేయడం లేదు అంటున్నారు స్థానిక ప్రజలు అంటున్నారు ఇప్పటి అయినా స్పందించి ప్రతి రోజు మున్సిపల్ కార్మికుడిని ఒక్కరిని ఈ ఏరియాలో శుభ్రంగా ఉండడానికి ఏర్పాటు చెయ్యాలి

# అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**పరకాల, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల గద్దె వద్ద అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... జాతర సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.అమ్మవార్లని గద్దెల మీదికి తీసుకవచ్చే సందర్భములో జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. త్రాగునీరు, క్లోరినేషన్ చేయుట,108 వాహనం అదుబాటులో ఉంచుట, 27₹7 వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం, చలవ పందిళ్ళు,క్యూలైన్స్, భోజన సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటం తదితర అంశాలపై చర్చించారు.చేతి పంపులు మరియు బోర్వెల్స్ రిపేర్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, రోడ్ల పక్కన చెట్లను తొలిగించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయడం దేవాలయ జాతర ప్రాంగణము, వాహనాలు పార్కింగ్ స్థలములలో లైటింగ్ ఏర్పాటు మరియు అమ్మవార్ల గద్దెల చుట్టూ లైటింగ్ డెకరేషన్ ఏర్పాటు చేయటం నిరంతర విధ్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ పి నారాయణ, ఎండోమెంట్ అసిస్టెం ట్ కమిషనర్ సునీత,ఈవో నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వాహనదారులకు జైలు శిక్ష

**24మందికి జరిమాన**

**హనుమకొండ, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి):** మద్యం తాగి వాహన నడిపిన కేసులో24మంది వాహన దారులకు జరిమాన, ఇద్దరు వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ మంగళవారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ తీర్పు ఇచ్చిన ట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. మద్యం తాగి వాహన నడిపి వరంగల్ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ వరంగల్ కీర్తి నగర్ కాలనీ ప్రాంతానికి చెందిన మహమ్మద్ జహంగీర్, ఫోర్ట్ వరంగల్ ప్రాంతాన్ని చెందిన గాడి పెల్లి ఉమేందర్ లకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. 24 మంది వాహనదారులకు రూ. 22300 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సి ఐ కె. సుజాత తెలిపారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన నలుగురు వాహనదారులకు రూ 2500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సిఐ తెలిపారు

# మొంథా తుఫాను దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పర్వతగిరి తహసీల్దార్ టి. వెంకటస్వామి**

**2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేయవద్దు**

**మొంథా తుఫాను దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి**

**పర్వతగిరి,అక్టోబర్ 28 ( మనం న్యూస్ ) :**మొంథా తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండి, రానున్న రెండు, మూడు రోజుల పాటు పంట కోతలు చేయవద్దని పర్వతగిరి తహసీల్దార్ టి. వెంకటస్వామి రైతులను కోరారు. సోమవారం సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్వతగిరి , రావూర్ గ్రామాలలో వరి కోతలు హార్వెస్టర్ ల ద్వారా కోస్తున్నారని తెలిసి పోలము దగ్గరికి వెళ్లి మొంథా తుఫాన్ దృష్ట్యా వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేపట్టవద్దని తెలిపారు.పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని తహసీల్దార్ టి. వెంకటస్వామి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తహసీల్దార్ వెంట ఎ పి యం పాల్గొన్నారు.





# వైద్యులు నిబంధనలు పాటించాలి

**హనుమకొండ, అక్టోబరు 28 (మనం ప్రతినిధి):** పీఎన్డీటీ, ఎంటీపీ చట్టం నియమ నిబంధనలు వైద్యులు తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ డీఎంహెచ్ డాక్టర్ అప్పయ్య సూచించారు. మంగళవారం డీఎంహెచి కార్యాలయంలో జిల్లాస్థాయి అడ్వైజరి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన తనిఖీలు, నోటీసుల గురించి, లింగ నిష్పత్తి గురించి వివరించారు. నియమాలు, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా, లింగ నిర్ధారణ అబార్షన్లు నిర్వహించే వారి గురించి అనుమతి లేని ఆస్పత్రులు. ఇళ్లలో స్కానింగ్ మిషన్లు వినియోగించే వారిపై అనుమానం ఉంటే 6300030940కు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మంజుల, డాక్టర్ నిర్మల, డాక్టర్ కవిత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

